


**అదానీ, అంబానీల కోసమే బిజెపి ప్రభుత్వం**



# ప్రతి గింజను మద్దతు ధరకు కొంటాం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవంద్ర సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రైతులకు మాత్రం ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఆయా కేంద్రాల్లో తేమశాతాన్ని స్వయంగా పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతులకు మనోధైర్యం భరోసా కల్పించేందుదకే జిల్లాలో పర్యటిస్తున్నానని తెలిపారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి గింజా కొంటామని తెలిపారు. రైతులు ఎలాంటి భయం పెట్టుకోవద్దని, అన్ని విధాలా తమ శాఖ, ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు అయినా తాము భరిస్తామని స్పష్టం చేశారు. తరుగు పేరిట ధాన్యంలో కోత విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక గ్రాము ధాన్యమైనా కోత విధించే అధికారం మిల్లర్లతో పాటు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అకాల వర్షాలు పడే నేపధ్యంలో కలెక్టర్ పమేలా సత్పతితో మాట్లాడానని, వారం రోజుల పాటు అధికారులంతా అలర్ట్‌గా ఉండాలని , టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం తగిన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీడవసతి, తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం డబ్బులు తొందరగా రైతుల ఖాతాల్లో వేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, సివిల్ సప్లైస్ డీఎం రజనీకాంత్, ఇంచార్జి డీఎస్‌వో సురేష్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిసివో రామానుజచార్య, డీఆర్డీవో శ్రీధర్, గంగాధర ఏడీఏ రామారావు తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి



### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ధాన్యం కొనుగోళ్లు,సి.ఎం.ఆర్ సరఫరా తదితర అంశాల పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమామేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని తెలిపారు.అవసరమైన చోట ధాన్యం మిల్లులకు తరలింపుకు అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా టార్పాలీన్లు, టెంట్లు,త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా చూడాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను పరిశీలించి రోజు వారి రిపోర్టులను సమర్పించాలని,విధులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సిఎంఆర్ సరఫరా వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం మిలర్ల వారిగా లక్ష్యం,సరఫరా, పెండింగ్ పై చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,డీఎస్‌వో నందిత, డీఎం సివిల్ సప్లైయిస్ శ్రీకళ, డీ.సీవో నర్సయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్,మార్కెటింగ్ ఏడీ అశ్వాక్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1.87 కోట్లకు పైగా
# నగదు జప్తు

### కోటి 86 లక్షలకు పైగా విడుదల



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 87 లక్షల 99 వేల 732 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 86 లక్షల 33 వేల 332 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 32 లక్షల 14 వేల 790 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 18 లక్షల 35 వేల 910, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 57 లక్షల 40 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 11 లక్షల 17 వేల 330 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 10 లక్షల 50 వేల 930 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 36 లక్షల 89 వేల 210 రూపాయల నగదు, 4 లక్షల 7 వేల 980 రూపాయల విలువ గల వస్తువులు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 35 లక్షల 89 వేల 210 రూపాయల నగదు, 4 లక్షల 7 వేల 980 రూపాయల విలువ గల సామాగ్రిని పూర్తి స్థాయిలో విడుదల చేశామని అన్నారు.సరైన ఆధారాలు సమర్పించని కారణంగా లక్షా 66 వేల 400 రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మోదీ పర్యటన రాజకీయాల కోసమే



### బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ పార్లమెంటు నియోజవర్గ ప్రజలు అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీ కావాలో .. దేవుడి పేరుతో రాజకీయాలు చేసే బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కావాలో తేల్చుకోవాలని బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కోరారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వారణాసి (కాశీ)ని వందల కోట్లతో బిజెపి ప్రభుత్వం అభివృద్ధి చేసిందని, వేములవాడ రాజన్న దేవాలయానికి ప్రధాని నయా పైసా ఇవ్వలేదన్నారు. మోడీ పర్యటన రాజకీయాలకోసమేనని ప్రజలు గ్రహించాలన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన వేములవాడ దేవస్థానం గురించి ప్రధాని ఏనాడూ మాట్లాడకుండా పూర్తిగా విస్మరించారన్నారు. కేంద్రం ప్రసాద్ అనే పథకం ప్రవేశపెట్టి వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం ఆలయాలను ఒక సర్క్యూట్ చేయాలని అడగటం జరిగిందన్నారు. 32 ఎకరాల గుడి చెరువులో మట్టి నింపి వేములవాడ రాజన్న గుడిని బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి చేశామన్నారు. ప్రధాని మోదీ కనీసం హామీ ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. దేవుడి పేరుతో రాజకీయం చేసే బండి సంజయ్ వేములవాడ గుడి కోసం నిధులు ఇవ్వాలని ఎందుకు అడగలేదన్నారు. ప్రధాని వేములవాడకు వస్తున్నా రాజన్న దేవాలయంపై ఎందుకు స్పందించడం లేదన్నారు. ఎంపిగా తన బాధ్యతలు పూర్తిగా విస్మరించారన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాదనే అసహనంతో మోదీ ఉన్నారని, ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు గుంజుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కు అని తెలిపారు. కాంగ్రెస్, బిజెపిలు రాజకీయ డ్రామాలు చేస్తున్నాయని , ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎల్.రమణ, భానుప్రసాద్, మేయర్ సునీల్‌రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్లహరిశంకర్, మాజీ పౌరసరఫరాల శాఖ కార్పోరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్, పొన్నం అనిల్, అక్బర్ హుస్సేన్, పన్యాల భూపతిరెడ్డి, నవాజ్, వాజిద్, సాయికృష్ణ, కల్ దీప్, దూలం సంపత్, మోహన్, హరిప్రసాద్, అశోక్‌రెడ్డి తదితరులున్నారు.

## మోడల్ పోలింగ్ కేంద్రం పరిశీలన



**ప్రజాపక్షం/కుంటాల :** నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని లింబా(కె) గ్రామంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం డీ.ఆర్.డీ.వో విజయ లక్ష్మి పరిశీలించారు.అనంతరం ఐ కే పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటది వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వహకులతో పేర్కొన్నారు.వరి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు వేగం పెంచాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మెరుగైన వసతులను కల్పించాలని అధికారులకు సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అన్నారు.కుంటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకంలో భాగంగా 202324 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల పై సామాజిక తనిఖీ బృందాలు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాయి.ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.వో.విజయ లక్ష్మి పాల్గొన్నారు.అవినీతి కి తావు లేకుండా పనులు చేపట్టాని సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీవో రహీం,ఏపీవో నవీన్,సిబ్బంది ఉన్నారు.

## ఆత్రం సుగుణను గెలిపించండి



**ప్రజాపక్షం/కుంటాల :** ఉమ్మడి అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జెడ్పీ చైర్మన్ జుట్టు ఆశోక్ అన్నారు.బుధవారం మండలంలోని అందకూర్,కల్లూరు గ్రామాలలో ఉపాధి పని ప్రదేశంలో చేయి గుర్తుపై ఓటు వేసి పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థి ఆత్రం సుగుణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని,రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేసే 6 గ్యారంటీ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.గత పది సంవత్సరాల పాలనలో బి.ఆర్.ఎస్,బిజెపి పార్టీలు ఉపాధి కూలీలను పట్టించుకోలేదాన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బుచ్చన్న,బండి రమణ గౌడ్,సాగర్ రావు,మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/బైంసా :** మండల ఆర్ఎంపి, పిఎంపి కార్యవర్గాన్ని పట్టణకేంద్రంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా అర్జున్, ఉపాధ్యక్షులుగా సునీల్ ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్,కోశాధికారిగా తుకారం, సహాయ కార్యదర్శులుగా రాజు, శంకర్, సలహా సభ్యులుగా విజయ్ కుమార్, అశోక్, గణపతి, భోజ రెడ్డి, కపిల్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు మోహన్ కార్యదర్శి సాగర్ కుబీర్ మండల అధ్యక్షులు గంగాధర్, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, మోదీ పాలనలో ప్రజలకు న్యాయం జరగలే

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్యాం నాయక్



**ప్రజాపక్షం / జైనూర్ :** రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేడీ కెసిఆర్, కేంద్రంలో అధికారంలో ఉన్నమోదీ పాలనలో ఎవ్వరికీ న్యాయం జరగలేదని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాం నాయక్ అన్నారు. జైనూర్ మండల పార్టీ కార్యాలయంలో బుధవారం మండల ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమావేశమై మాట్లాడుతూ దేశంలో ప్రజా పాలన జరగాలంటే కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు రావాలని, ఆదిలాబాద్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో పదేండ్లు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిన బిఆర్ఎస్‌ను ఎలాగైతే గద్దె దించారో, కేంద్రంలోని బిజెపిని అలాగే గద్దెదించి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ముఖీద్ అహేమద్, కో అప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్, బ్లాక్ అధ్యక్షుడు అయ్యుబ్ ఖాన్, జిల్లా నాయకులు దుక్రే సుభాష్, మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మండల ముఖ్య నాయకులు అహేమద్ ఖాన్, సయ్యద్ వసీం, పార గ్రామ అధ్యక్షుడు కుంమ్ర భుజంగరావ్, సీనియర్ వర్డ్ మెంబర్ రహీం, షేక్ అబ్బు, కనక గంగారాం, ఆడే అమృత్, పాల్గొన్నారు.

## ఓటు హక్కు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి

### టిపిసిసి కార్యదర్శి కామ్రే అనిల్ కుమార్



**ప్రజాపక్షం / జైనూర్ :** ఓటు హక్కు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలని టిపిసిసి కార్యదర్శి కామ్రే అనిల్ కుమార్ అన్నారు. బుధవారం జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి శ్యాం నాయక్‌తో కలిసి జైనూర్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఉండాలంటే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను రద్దు చేసి ప్రజల స్వేచ్ఛను హరించేందుకు కుట్రలు చేస్తున్న బిజెపిని ప్రజలు చిత్తుగా ఓడించాలని కోరారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సుగుణను భారీ మెజారిటీతో గెలిపించేదిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ముఖీద్ అహేమద్, కో అప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్, బ్లాక్ అధ్యక్షుడు అయ్యుబ్ ఖాన్, జిల్లా నాయకులు దుక్రే సుభాష్, మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మండల ముఖ్య నాయకులు అహేమద్ ఖాన్, సయ్యద్ వసీం, పార గ్రామ అధ్యక్షుడు కుంరా భుజంగరావ్, సీనియర్ వార్డ్ మెంబర్ రహీం, షేక్ అబ్బు, కనక గంగారాం, ఆడే అమృత్, కయ్యూమ్ పాల్గొన్నారు.

## ఒక్క ఛాన్స్ ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా

### ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండల కేంద్రంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ ప్రచార సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క పాల్గొని అదిలాబాద్ ఎంపీ అభ్యర్థి సుగుణకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దేశ భావితరాల కోసం త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ నాయకత్వాన్ని దేశానికి అందిచడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు పనిచేయాలని తెలియజేస్తూ ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపిస్తే లోకేశ్వరం మండలాభివృద్ధికి నేను ముందు ఉంటానని పనులు చేసి చూపిసామని తెలియజేశారు. ఎంపీ అభ్యర్థి సుగుణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ ప్రారంభించడం జరిగిందని అలాగే ఆర్యోగ్యశ్రీ 108 కూడా ఇలాంటివి ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో వస్తే 400 రూపాయలు ఉపాధి హామీ కూలీలకు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి,వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్,విట్టల్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళలకు ఉచిత సిలుండరు అమలు అవడం .జరిగిందని రానున్న రోజుల్లో రైతులకు రుణమాఫీ జరుగుతుందని హామీఇచ్చారు. రైతుబంధు అయిదు ఎకరాల ఉన్నవారికి వారి అకౌంట్లో పడడం జరిగిందని అర్లీ బ్రిడ్జి కూడా అతి త్వరలో నిర్మించడం జరుగుతుందని మండల ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని భారీ మెజార్టీతో ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,ఎంపీపీ లలిత భోజన్న,వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఎమ్మెల్యే పవార రామారావు పటేల్

**ప్రజాపక్షం/ముధోల్ :** బీజేపీ ఎంపీ అభ్యర్థి అయిన గోడం నగేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు.ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలం లోని పలు గ్రామాలలో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ముందుకెళ్లారు.మరో సారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరడం ఖాయమని పేర్కొన్నారు.బీజేపీ ఎంపీ అభ్యర్థి అయిన గోడం నగేష్ ను గెలిపించుకుని మన జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు.బీజేపీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందించి పథకాలపై అవగాహన కల్పించారు. నరేంద్రమోడీ ప్రభుత్వ దేశానికి చేసిన కృషిని గుర్తించాలని తెలిపారు. గతంలో లాగే మన నియోజకవర్గం నుండి బిఆర్ఎస్‌కి అత్యధిక మెజారీటీ అందించి ఆదిలాబాద్ గడ్డపైన బీజేపీ జెండా ఎగురవేయాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోరి పోతన్న,ఎంపీటీసీ దేవోజీ,సాయినాథ్, మోహన్ యాదవ్, వరగంటి పోతన్న,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో మాదిగలకు అన్యాయం



**ప్రజాపక్షం/ఇచ్చోడ :** గత బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో మాదిగలకు తీరని అన్యాయం చేశాయని ఎంఆర్‌పిఎస్, ఎంఎసిపి నాయకులు పేర్కొన్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం ఇచ్చోడ, గుడిహత్నూర్ మండ లాల్లో నాయకులు కలిసి బిజెపి ఎంపి అభ్యర్థి గోడం నగేశ్‌కు ఓటు వెయ్యాలంటూ ప్రచారం నిర్వహంచారు. మాదిగల విషయంలో అన్యాయం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటు వేయద్దని, ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న బీజేపీకి ఓటు వేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నాయకులు చిట్టి రవి, జన్నారపు సాయి, సుంకి అనిల్, దుబాక సుభాశ్, కాశిపాక విష్ణు, కల్లెపల్లి రాజు, మచ్చ గంగయ్య, ఆరెపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/తిర్యాని :** తిర్యాని మండలంలోని కన్నెపల్లి, గోయిగాం, విజయనగరం, దుగ్గాపూర్, ఎస్‌సి కాలనీ, గ్రామాల్లో బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ చుంచు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి అన్ని విధాలుగా ఆదుకునే ఆత్రం సక్కు కు ఓటు వేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పిటిసి ఆత్రం చంద్రశేఖర్, మాజీ జెడ్ పిటిసి వెడ్మ కమల, మాజి సర్పంచ్ లు వెడ్మమమత, నైతంరమేష్, ఉపసర్పంచులు ముక్కెర సరిత, నాయకులు బ్రహ్మం, తోట లచ్చన్న, పొలస రమేష్, ఆకుల సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీరాంపూర్ ఎస్ఐ మేకల సంతోష్ అన్నారు. బుధవారం కొత్త రోడ్డు ప్రాంతంలోని సాయి నగర్, హనుమాన్ నగర్ కార్మికులు, యువకులతో ఓటు హక్కు వినియోగం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి, రక్షణ కోసం నగేష్‌ని గెలిపిద్దాం

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** అదిలాబాద్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గోడం నగేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నంబాల గ్రామంలో ఆదిలాబాద్ పార్లమెంట్ అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థి గోడం నగేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో బుధవారం ప్రజలను కోరారు. అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రచారంలో జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి , మండల అధ్యక్షులు గోలెం తిరుపతి, ప్రధాన కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్, బిజెవైఎం నాయకులు మల్రాజ్ రాంబాబు, పోలింగ్ బూత్ అధ్యక్షులు బక్క ఆనంద్, మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన తాజా మాజీ సర్పంచ్



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం పెద్దంపేట తాజా మాజి సర్పంచ్ చింతపట్ల నాగరాజు బుధవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో నాగరాజు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా పెద్దంపేట సర్పంచిగా ప్రజల్లోమంచి ఆదరణఉన్న నాయకుడుగా కొనసాగా గ్రామ అభివృద్ధికై సర్పంచ్ గా అప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మళ్ళీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరగ మంత్రి శ్రీధర్ బాబు నాగరాజును పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**ప్రజాపక్షం/ రామగిరి :** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆధైర్య పడవద్దని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఉపాధి కూలీలు మరియు ఐకెపి సెంటర్ వద్ద తడిసిన ధాన్యాన్నిపరిశీలించారు.మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు,దుద్దిల్లశ్రీనుబాబుఆదేశాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగడ్డం వంశీ కృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే గ్రామం లో ఐ కే పి సెంటర్ దగ్గర రాత్రి వర్షానికి తడిచి న వడ్లను మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చేస్తామని రైతులు అదర్య పడవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణ యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్ మాజీ సర్పంచ్ నడిపెల్లి కళారాణి రాజేశ్వర రావు, విజయ్, యగాగిరి రాకేశ్, సంపత్, పోతరాజు సమ్మయ్య, పోషం, మొగిలి, తదితరులున్నారు.

# గోమాసకి మద్దతు తెలిపిన ప్రజారాజ్య సమితి పార్టీ

**ప్రజాపక్షం/నస్పూర్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కి తమ పూర్తి మద్దతిస్తున్నట్లు ప్రజా రాజ్య సమితి పార్టీ అధ్యక్షుడు చల్లూరి మహేష్ అధ్యక్షతన బుధవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ పెద్దపల్లి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుర్గం సంతోష్ నేత వెల్లడించారు. నేతకాని సామాజిక వర్గ అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాజకీయంగా సామాజికంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి లోకి వస్తున్న నేతకాని సమాజానికి తగిన న్యాయం, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి నేతకాని సమాజాన్ని మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని, నేతకాని సామాజిక వర్గాన్ని కేవలం ఓటు తమ బ్యాంకుగా చూస్తున్నారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపి, ఎంఎల్ఎలుగా గెలిచిన కాక కుటుంబం నేతకానీ సామాజిక వర్గానికి ఏం చేసిందని ప్రశ్నించారు. గోమాస శ్రీనివాస్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నేతకాని కులస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనపర్తి యువరాజ్, జుమ్మిడి గోపాల్, కొండగొర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి

## అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు సత్వరమే తరలించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంరక్షించు కునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్లను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సింగిల్ విండూ కార్యదర్శి బూరుగు సంతోష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష తప్పనిసరిగా చేసుకోవాలి



**ప్రజాపక్షం/రామగిరి :** రైతులు తమ వ్యవసాయ భూములలో భూసార పరీక్ష చేసుకొని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని రామగిరి కిల్లా కృషి విజ్ఞాన కేంద్ర డాక్టర్ కిరణ్అన్నారు.బుధవారంకమాన్పూర్ మండల పరిధిలోని పెంచికల్ పెట్ గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అదిక, సుస్థిర దిగుబడులు పొందవచ్చని. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చుని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్లా కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భుఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 80018 04016 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే. వి.కే సిబ్బంది రుద్రా వినాయక్ (ల్యాబ్ టెక్నేషన్) మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేయండి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని దివ్యనగర్ అయ్యప్ప టెంపుల్ ముందర ఉన్న 534 సర్వే సంబర్ గల ప్రభుత్వ భూమిని కాపాడి సదరు ప్రాంతంలో అంబేద్కర్ స్టడీ సెంటర్ ని నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు.ఆ ప్రభుత్వ స్థలంలో జిల్లాలోని నిరుద్యోగులు అందరికీ ఉపయోగపడే విధంగా అంబేద్కర్ స్టడీ సర్కిల్ ని ఏర్పాటుచేసి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీన పరుచుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తొందరలోనే ఆ సర్వే నంబర్ లో గల భూమిని సర్వే చేయించి అంబేద్కర్ స్టడీ సర్కిల్ కి కేటాయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంతం గణేష్, ఉపాధ్యక్షుడు దామ భూమేష్, పట్టణ అధ్యక్షుడు కత్తి నవీన్, రవి, అరుణ్, శ్రీనివాస్, ఎల్మల రంజిత్, బోర శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు ఆశచూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే

## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

**ప్రజాపక్షం/మంథని :** గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ఆడబిడ్డలకు ఆశచూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలోజరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఆపథకాలనే ఆశచూపిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో పథకాలన్నీ అమలు చేస్తామని,రుణమాఫీ చేస్తామని ప్రజలను మభ్యపెట్టి మాట తప్పిన కాంగ్రెస్‌కు ఓట్లు ఎందుకు వేయాలో ఆలోచన చేయాలన్నారు. ఓట్ల కోసం వచ్చే నాయకులను పథకాల అమలు ఎందుకు చేయలేదని నిలదీయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చిన వంద రోజుల్లో పథకాలు అమలు ఏమో కానీ కరెంటు,సాగునీటి కష్టాలు మాత్రం చూశామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్ష పాత్రిపోషించి ప్రభుత్వం మెడలు వంచాలంటే మన అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కుంట రాజు, నాయకులు దేవళ్ల విజయ్‌కుమార్, ఎక్కటి అనంతరెడ్డి, తగరం శంకర్‌లాల్, కొండ రవీందర్, కంద రమేష్, పెగడ శ్రీనివాస్, ప్రకాష్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మందోట స్థలాన్ని అన్యాక్రాంతం కానివ్వం

## ఖానాపూర్ విడిసి ఆగ్రహం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** గత కొన్ని దశాబ్దాలుగా ఖానాపూర్ పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణ శివారు సర్వేనెంబర్ 217లో గల ఒక ఎకరం 16 గుంటల స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో అన్యాక్రాంతం కానివ్వమని ఖానాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఖానాపూర్ ప్రెస్ క్లబ్‌లో కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల కాలంగా ఖానాపూర్ శాంతినగర్ శివారులో గల ఈ స్థలంలో మందోట నిర్వహిస్తూ వస్తున్నామని దీనిలో గ్రామంలోని అన్ని కుల సంఘలకు స్థలాలు కేటాయిస్తూ వారికి పట్టా చేయించడం జరగగా కొంత మంది ఈ స్థలం తమదని పేర్కొంటూ కబ్జా చేయడానికి చూస్తున్నారని అప్పట్లో ఇది గ్రామ శివారు ప్రస్తు తం కోట్ల విలువ చేస్తున్న ఈ స్థలంకు సంబంధించి తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని ఎటువంటి అక్రమాలకు చోటు లేదని అన్నా రు. గత కొంతకాలంగా ఈ స్థల వివాదం వివాదాస్పదమైన నేపథ్యంలో అన్ని వివరాలను తాము సేకరించామని వారు అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అన్యాక్రాంతం కనివ్వమని అన్నారు. ఈ సమావేశంలో సభ్యులు మైలారపు గంగాధర్, లాండేరి కిషన్, భూసారపు గంగాధర్, దాసరి భీమన్న, నేత శ్యామ్, బ్రహ్మరౌతూ సరసయ్య, అల్వాల శ్రీనివాస్,బిల్లా శంకర్,ఉల్లల చిన్న నరసయ్య,తదితరులు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటుకు మే 10 వరకు గడువు పొడిగింపు

## పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల సహాయ అధికారి గంగయ్య

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి మే 10 వరకు గడువు పొడిగించినట్లు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల సహాయ అధికారి బి.గంగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటెషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి ఎంచుకున్న వారందరూ మే 10లోగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి అన్ని వర్గాల నుండి ఆదరణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు అన్నివర్గాల ప్రజల నుండి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తోందని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపకులు బొంకూరి కైలాసం,ప్రగతి మత్స కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తెం శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లిలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వంశీ గెలుపు కోసం మహనీయుల ఆశయ సాధన సంఘం ఆద్వర్యంలో అంబెడ్కర్ సంఘం, బీసీ సంఘాలను కలుపుకుని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో వంశీ కృష్ణకు మద్దతు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. దివంగత కాకా వెంకటస్వామి చేసిన అభివృద్ధి పనులు, విశాఖ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి వంశీ గెలుపుకు ముందుకువస్తున్నట్లు పేర్కొన్నారు. వంశీ గెలుపు ఖాయమన్నారు. అంబెడ్కర్ సంఘ నాయకులు పొనగంటి రాజనర్సు, మహనీయుల సంఘం నాయకులు వొడ్డేపల్లి ఎల్లేష్, మధు, పాల్గొన్నారు.

# కొప్పుల ఈశ్వర్ గెలిస్తేనే అభివృద్ధి

## ఎంపిపి జక్కుల ముత్తయ్య

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ జక్కుల ముత్తయ్య కోరారు. ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఎంపీపీ జక్కుల ముత్తయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్మిక నాయకుడిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన అనుభవమున్న కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుంటేనే మంథని నియోజకవర్గ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్సే



**ప్రజాపక్షం/ముత్తారం :** ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీనే అని అలాగే స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. బుధవారం ముత్తారం మండలం మచ్చు పేట గ్రామంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో మమేకమై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యని శివకుమార్,ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్,మాజీ ఎంపీపీ గొర్ల రాజయ్య, మాజీ సర్పంచ్ మెడగొని సతీష్,గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, మాజీ వార్డు సభ్యులు దొంతుల రాకేష్, పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం కొనాలంటూ ఎంఆర్ఓకి వినతి పత్రం



**ప్రజాపక్షం/చందుర్తి :** మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలంటూ చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య పలువురు రైతులతో కలిసి బుధవారం స్థానిక ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. లారీల కొరతను సాకుగా చూపుతూ ధాన్యం కొనుగోలను ఆలస్యం చేస్తున్నారని, అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందుర్తి, రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ విజయం ముందే ఖాయమైంది

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి/వేములవాడ :** వేములవాడ జనసభe పేరుతో ఎములాడ రాజన్న సన్నిధిలో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉదయం పది గంటలకే బహిరంగ సభకు భారీగా జనం తరలివచ్చారు. సరిగ్గా 10.30 గంటలకు సభ ప్రాంగణానికి వచ్చిన మోదీ జన ప్రవాహాన్ని చూసి ఆశ్చర్యచకితులయ్యారు. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిపోగా... బయట నుండి ఇంకా జనం తరలివస్తూనే ఉన్న ద్రుశ్యాలను హెలికాప్టర్ ద్వారా తిలకించిన మోదీ జనసందోహాన్ని చూసి ఫిదా అయ్యారు. ఈ విషయాన్ని మోదీ మనుసులోనే దాచుకోకుండా బాహాటంగానే సభలో ప్రస్తావించారు. నేను ఎన్నో ఏళ్లపాటు గుజరాత్ లో 3సార్లు సీఎంగా పనిచేసిన. గుజరాత్ తో నా అనుబంధం మీకు తెలిసిందే. అక్కడ ఎన్నో ఎన్నికలు చూసిన కానీ గుజరాత్ లో కూడా పొద్దు పొద్దుగాళ



ఇంత పెద్ద జనసందోహాన్ని నేను ఎన్నడూ చూడలేదు. కానీ ఇక్కడ ఇంతమంది జన సందోహం తరలిరావడం, సభ బయట కూడా భారీగా జనం వస్తున్న ద్రుశ్యాలను చూస్తుంటే, మీ అందరూ నాపట్ల చూపుతున్న ప్రేమాభిమానానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా, అంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే ఖాయమైందని చెప్పిన మోదీ కాంగ్రెస్ పార్టీ అతి కష్టం మీద ఎవరో అభ్యర్థిని బరిలో దించినా ఓటమి ఖాయమైందని చెప్పారు. ఇగ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అడ్రస్ పూర్తిగా గల్లంతైందని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

## పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, నేరెళ్లలోని కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ బుధవారం పరిశీలించారు. ముందుగా కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అంకిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి డబ్బులు పొందిన రైతుతో కొనుగోలు కేంద్రం నిర్వాహకుడి ద్వారా కమిషనర్ ఫోన్ చేయించి స్వయంగా మాట్లాడారు. డబ్బులు ఎన్ని రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో పడ్డాయని, ఏమైనా ఇబ్బందులు ఎదురు అయ్యాయా అడిగి తెలుసుకోగా, ఎలాంటి ఇబ్బందులు కాలేదని సదరు రైతు కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం ధాన్యం సేకరణ రిజిస్టర్లు పరిశీలించి కమిషనర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులు తమ ధాన్యం కింద, దానిపైన టార్పాలిన్ పెట్టాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల సంఖ్య పెంచాలని, ఈ మేరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వెంట వెంటనే పడేలా చూడాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, ఏపీఓ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అల్లుకున్న పచ్చదనం

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి ఉండడంతో విద్యుత్తు సర్క్యూర్ షాక్‌తో ప్రమాదం పొంచి ఉండగా, ఒరిగిన విద్యుత్ స్తంభంతో రైతులకు మరో ప్రమాదం సంభవించే అవకాశం ఉన్న విద్యుత్ అధికారులు మాత్రం పట్టిపట్టినట్టుగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు తీరు, పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తోట గట్టయ్యకి చెందిన పంట పొలం వద్ద ప్రమాదభరితంగా విద్యుత్ స్తంభం ఒరిగి, తీగలు వేలాడుతున్నా విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ అల్లుకున్న పిచ్చి మొక్కలపై అధికారులు పట్టించుకోవడంలేదు. ఏ క్షణమైన కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పశువులు, పిల్లలు నిత్యం తిరిగే పంట పొలాలలో ఇలా ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం ఉంది. ఈ విషయమై సిబ్బందికి, ఏఈకి సమాచారం ఇచ్చినా స్పందించడం లేదని రైతులు చెబు






తున్నారు.ప్రమాదకరంగా ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభం, ప్రక్కన సెల్ఫోన్ టవర్ వద్ద పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి ఇనుపకంచెకు సర్క్యూట్ షాక్ ప్రాణ నష్టం జరిగితే గాని విద్యుత్ అధికారులు స్పందించరా అంటూ అధికారుల తీరుపై రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ అల్లుకున్న పిచ్చి మొక్కలను ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని తీసి కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను గ్రామ రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**ప్రజాపక్షం/మంథని:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాలు, గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీలో బారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మండలంలోని ఆయా గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిదులు, నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. బుధవారం మంథనిలో జరిగినవేర్వేరు కార్యక్రమాల్లో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని మున్సిపల్ పరిధిలోని విశ్వబ్రాహ్మణ వీది, పోచమ్మవాడలో జరిగిన కార్యక్రమాల్లో బారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులతో పాటు పోచమ్మవాడకు చెందిన వంద మంది, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్, కాకర్లపల్లి, ఎగ్లాస్పూర్, చిల్లపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్‌రెడ్డి, ఎంపీపీ కొండ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, వార్డు కౌన్సిలర్‌లు చొప్పకట్ల హన్మంతరావు, వీకే రవి, కుర్ర లింగయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు పల్లిమక్త గ్రామానికి చెందిన ఎనుగంటి నాగేందర్, నిమ్మపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఎలగందుల లవన్ కుమార్, మరిమడ్ల గ్రామానికి చెందిన జింక శ్రీనివాస్, కోనరావుపేట మండలంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# పెగడపల్లి మండల బిజెపిలో అసమ్మతి గళం

## ఎంపి అభ్యర్థి ముందే రసాభాస

**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి బిజెపిలో అసమ్మతి గళం నెలకొంది. బిజెపిలో మండల అధ్యక్షుడుని మార్చాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. బూత్ అధ్యక్షులను పార్టీ మండల అధ్యక్షుడు పట్టించుకోవడం లేదని బిజెపి పెద్దపల్లి ఎంపి అభ్యర్థి బుధవారం నందగిరి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన సమక్షంలో ఆందోళన జరిగింది. మండల బిజెపి అధ్యక్షుని తీరుపై కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు అసహనం వ్యక్తం చేశారు. మండలంలో నిర్వహిస్తున్న ప్రచారంపై కనీస సమాచారం ఇవ్వడం లేదంటూ దుయ్యబట్టారు.

**బిజెపి ప్రచారానికి ప్రజాదరణ కరువు**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో బిజెపి పెద్దపల్లి ఎంపి అభ్యర్థి బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజల ఆదరణ కరువయ్యింది. ఐతుపల్లి, నందగిరి, పెగడపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారం తూతూ మంత్రంగా సాగింది. ప్రచారంలో కారులు, వాహనాల హడావుడి తప్ప ప్రజలు పాల్గొనలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి


**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని సామాజిక రాజకీయ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు అన్నారు. బుధవారం ముత్తారం మండలంలోని హరిపురం, దర్యాపూర్, అడవిశ్రీరాంపూర్,సీతంపల్లి గ్రామాల్లో సామాజిక రాజకీయ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కలిపిస్తూ 5 న్యాయాలు,25 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని పథకాలను వివరిస్తూ ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో పెద్ద పల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక రాజకీయ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు, జాతీయ విశిష్ట సేవా రత్న అవార్డు గ్రహీత దార మధు, మాల మహానాడు కమాన్ పూర్ మండలం అధ్యక్షులు గోషిక లింగయ్య, కాంగ్రెస్ నాయకులు రమేశ్, రాజేష్, సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పిఇడి డిప్యుటేషన్‌ను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రాజన్నసిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మోడల్ జిల్లా ప్రాథమిక పాఠశాలలో పీఈడిగా విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై జిల్లా కేంద్రానికి పంపడం వల్ల గత సంవత్సర కాలంగా పాఠశాలలో విద్యార్థుల క్రీడల్లో శిక్షణ ఇవ్వడానికి అందుబాటులో లేక పోవడం లేదు.విద్యార్థులు క్రమశిక్షణ సన్నగిల్లే అవకాశం ఉందని అంతేకాకుండా విద్యార్థుల నమోదుశాతం కూడ తగ్గే అవకాశం ఉందని తల్లితండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా డిప్యుటేషన్‌పై వెళ్ళిన పీడీని తిరిగి పాఠశాల ప్రారంభం అయ్యేలోపు పాఠశాలలో పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తించేలా ప్రస్థుత పరిస్థితుల దృష్ట్యా అందుబాటులో ఉన్న సీసీ కెమెరాలు ఎప్పుడు పని చేసేవిధంగా పనిచేసే విధంగా జిల్లా విద్యాధికారి చొరవతీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పాఠశాలపై భరోస లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీఈడి పాఠశాలలో పూర్తిగా అందుబాటులో లేకపోవడం వలనే విద్యార్థులలో క్రమశిక్షణ, విద్యార్థులకు భద్రత కరువైపోయిందని అంటున్నారు.దీంతో పరీక్ష పలితాలలో కూడా ఉత్తీర్ణత లోపించే అవకాశం ఉందని ఎల్లారెడ్డిపేట గ్రామస్థులు పేర్కొంటున్నారు. మండలంలో మన ఊరుమనబడి కార్యక్రమంలో ప్రతిష్టాత్మకంగా కోట్ల రూపాయల వ్య యంతో నిర్మించుకున్న ప్పటికి అధికారుల అలసత్వం కొట్టొచ్చినట్లుగా ఉంది. పాఠశాలలకు దీటుగా నిర్మించుకున్న పెద్దబడిని కాపాడుకోవాలని కోరుతున్నారు. స్కూల్‌పై నిఘావ్యవస్థ కొరవడటంతో ఉన్నతపాఠశాల లో వార్షిక సంవత్సరంలో కొత్తగా పిల్లల చేరికలు అం తంత మాత్రంగా ఉంటాయని జంకుతున్నారు.రాజన్నసిరిసిల్లా జిల్లాలో ఎంఈవోగా రఘుపతి నాలుగు మండలలాలకు ఇంచార్జీగా వ్యవహరించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి కల్పించుకుని అన్ని మండలాలకు అధికారి ఒక్కరినే నియమించాలని ఎల్లారెడ్డిపేట వాస్తవ్యులు డిప్యుటేషన్ అనేది దీర్ఘకాలికంగా వ్యవహరించకుండా ఉండాలని అంటున్నారు.విద్యావ్యవస్థలో అభద్రత భావం నెలకొనకుండా పేదవిద్యార్థులకు అందుబాటులో ఉండాలని చెబుతుండం పట్ల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారుతోంది.



# కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోంది. కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన సుమారు 15 కుటుంబాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. కరీంనగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కామిరెడ్డి రామిరెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గొర్రెల కాపరి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్, కుమ్మరి సంఘం ఉపాధ్యక్షుడు ఎగుర్ల నారాయణ, ఎగుర్ల వీరయ్యతో పాటు మరో పది మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని తిరుపతి, కాశి పాక శంకర్ తదితరులున్నారు.

**పొన్నం జన్మదిన వేడుకలు**

కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజేందర్‌రావు కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సంధర్బంగా కార్ఖానాగడ్డకు చెందిన గండి శ్యామ్‌కు కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజేందర్ రావు యువజేన అధ్యక్షుడు కాసారపు కిరణ్, గండి రాజేశ్వర్, గండి గణేష్, చిందం శ్రీనివాస్, సరిళ్ల రతన్ రాజ్ తదితరులున్నారు.

## వినోద్‌కుమార్‌కు భారీ మద్దతు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా గురువారం నిర్వహించే కెసిఆర్ రోడ్ షోను విజయంతం చేయాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పార్టీ శ్రేణులను కోరారు. బుధవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యులతో ఏర్పాటు చేసిన సమావేశానికి గంగుల హాజరై పలు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు రోడ్ షో కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని ఆయన సూచించారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రతి రోజు గడపగడపకు వెళ్లి పర్టా ప్రచారాన్ని విస్తృతం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీలు ఎల్. రమణ భాను ప్రసాద్‌రావు. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, నగర అధక్షుడు చల్ల హరిశంకర్, పెండ్యాల శ్యామ్ సుందర్‌రెడ్డి, తిప్పర్తి లక్ష్మ య్య, తోట తిరుపతి, సుంకిశాల సంపత్‌రావు, నియోజకవర్గ ప్రతినిధులు జమీలుద్దీన్ తదితరులున్నారు.

## వెలిచాల గెలుపుకోసం విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ ఆద్వర్యంలో పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శ్రామికులు, రైతులు, వ్యవసాయ కూలీల వద్ద వెలిచాలకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు శ్రామికుల్లో, రైతుల్లో మద్దతు లభిస్తోందని, సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల్లో ఎక్కడికక్కడ సభలు సమావేశాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వం కార్మిక, కర్షకుల వ్యతిరేక విధానాలను కరపత్రాల ద్వారా, పుస్తకాల ద్వారా విస్తృతంగా పంచుతూ మోదీ కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. బిజెపి అభ్యర్థిని తిరస్కరించి సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, ఎడ్ల రమేస్, జి.రాజేశం, జిల్లా నాయకులు వడ్ల రాజు. పున్నం రవి తదితరులున్నారు.

## 50 ఏళ్ల పాటు అధికారంలో బిజెపి



**ప్రజాపక్షం/కరీంనగర్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 50 ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని మాజీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతిని మొలుగూరి కిషోర్ అన్నారు. బుధవారం 23వ డివిజన్ ఆదర్శనగర్‌లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాలుగైదు రోజుల తర్వాత రాహుల్ గాంధీ, కెసిఆర్‌ల దుకాణం బంద్ అవుతాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎక్కువ రోజులు ఉండదని, బిసిలంతా సంఘటితమై బండి సంజయ్‌ను అధిక మెజార్టీతో గెలిపించి మోదీని మరోసారి ప్రధాని చేస్తారన్నారు. ప్రచారంలో సుధా, శారద, కొత్తకొండ సంపత్, రాము, ప్రవీణ్ కుమార్, వెంకటేష్, రమాదేవి, శాంత, శంకర్ తదితరులున్నారు.

## గంగాధర మండల మహిళా కాంగ్రెస్ కమిటీ నియామకం



**ప్రజాపక్షం/గంగాధర:** కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆదేశాల మేరకు గంగాధర మండల మహిళాకాంగ్రెస్‌అధ్యక్షురాలు మంత్రి లత మండల కమిటీని నియమించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఉపాధ్యక్షులుగా రుద్ర స్వప్న, గడ్డం జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా వేముల శ్వేత, కార్యదర్శులుగా పెరుక రచన, పర్లపల్లి రమ్య, కోశాధికాధిరిగా అముడగోని భారతిని ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు తోట సంధ్య, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోల రమేష్ ఉన్నారు.

# ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన బిజెపి, బిఆర్ఎస్

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి, కురిక్యాల, ఉప్పర మల్యాల, రంగారావుపల్లి, తాడిజెర్రి, ఆచంపల్లి, చిన్న ఆచంపల్లి, గట్టుభూత్కూరు, హిమ్మత్ నగర్, మంగపేట, ఇస్లాంపూర్, వెంకటాయపల్లి, కాచిరెడ్డిపల్లి, ర్యాలపల్లి, చర్లపల్లి, లింగంపల్లి, బూరుగుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుకు మద్దతుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌లు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఒక్క ఇల్లు సైతం కట్టివ్వలేదన్నారు. కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. జూన్ నుంచి గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తుందన్నారు. కరీంనగర్ ఎంపి గా గెలిచిన బండి సంజయ్ కులం, మతాల పేరుతో ప్రజలను యువతను రెచ్చగొట్టడం తప్ప పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. స్థానికుడైన వెలిచాల రాజేందర్‌రావును గెలిపించుకుంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతారన్నారు. జడ్పీటిసి పుల్కం అనురాధ నర్సయ్య, కురిక్యాల సింగల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల రావు, వైఎస్ ఎంపిపి కంకణాల రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, ఎంపిటిసి ముద్దం జమున నగేష్, మాజీ సర్పంచులు రేండ్ల జమున శ్రీనివాస్, రోమాల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు మంత్రి లత, కర్ర విద్యాసాగర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందన



**ప్రజాపక్షం / హుజురాబాద్:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు హుజురాబాద్ మునిసిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్, దేశిని కోటి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు, తిప్పారపు సంపత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్, సందమల్ల నరేష్, జిల్లెల తిరుపతిరెడ్డి, దుబాసి బాబు, బిఆర్ గౌడ్, రాహుల్, కిరణ్ రెడ్డి, సాజిద్, కోడెం నరసింహం, జంగా అనిల్, పంజాల సతీష్, వెలిచాలా నారాయణ, వేముల సదానందం, ముక్క రవితేజ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమెరుగని ధీరుడు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గం గుల కమలాకర్ జన్మదినం సంధర్భంగా బుధవారం హౌజింగ్ బోర్డులోని వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో బిఆర్ఎస్ నాయకుడు గూడెల్లి రాజు ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంగుల కమలాకర్ కరీంనగర్‌లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల మన్ననలు గెలుపొందారన్నారు. ఓటమెరుగని ధీరుడిగా గంగుల కమలాకర్ కరీంనగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో గంగుల కమలాకర్ మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మోహన్‌రావు, వసంత్ భాస్కర్, నర్సింగ్, ఫెరోజ్, గూడెల్లి ప్రకాష్, అల్తాఫ్, సందీప్ తదితరులున్నారు.

## రంగు మారిన ధాన్యం కొనండి



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరిశీలించారు. రంగు మారిన, తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రంగు మారిన తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. అకాల వర్షంతో నోటికాడ బుక్క పోయినట్లుగా రైతుబంధు వేయకుండా, క్వింటాలుకు రూ.500 బోనస్ వేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహిపాల్ రావు, టిఆర్ఎస్ నాయకులు శంకర్ గౌడ్, బాలా గౌడ్, గంగయ్య, అజయ్, శ్రీధర్ తదితరులున్నారు.

## పొన్నం జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లో బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్ ఆద్వర్యంలో కొత్తపల్లి మండలం కమాన్‌పూర్‌లో వేడుకలు నిర్వహించారు. కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలో పొన్నం సత్యనారాయణ గౌడ్ ఆద్వర్యంలోవేడుకలు నిర్వహించారు. నాయకులు మడుపు మోహనచారి, మాజీ మండల అధ్యక్షుడు బోనాల మురళి మనోహర్, మాజీ సర్పంచులు బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీరాములు, నాయకులు రుద్ర మనోహర్, కృపా సాగర్, మేడి శీను, బూస సంపత్, ఆరె శ్రీను, నౌండ్ల వెంకటేష్, బోనాల సురేందర్ తదితరులున్నారు.

**చొప్పదండి:** చొప్పదండి మండల కేంద్రంలో రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, కౌన్సిలర్ కొట్టె అశోక్, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, మునిగాల సుధాకర్, మునిగాల చందు, మద్దం మల్లేశం, కొత్తూరి మహేష్, కదారి శంకర్, బొడిగె శ్రీనివాస్, గుర్రం రమేష్, కనుమల్ల రాజశేఖర్, తోడేటి విద్యాసాగర్, బొడిగె తిరుపతి, ఆకుల సురేష్‌ఉన్నారు.

# బిఆర్ఎస్ గెలిస్తే రెట్టింపు అభివృద్ధి ఖాయం

## జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి జరుగుతుందని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ముత్యంపేట, రాఘవపేట, మొగిలిపేట గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న చోటుకు వెళ్లి వారితో మాట్లాడి ఓట్లను అభ్యర్థించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, గత పది ఏళ్ల పాలనలో కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలించిందని, అబద్ధపు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తుందని అన్నారు. ప్రస్తుత ఎంపిగా అరవింద్ పసుపు బోర్డు పేరుతో రాజకీయం చేస్తు భావోద్వేగాలను సృష్టిస్తూ గెలవాలని చూస్తున్నారని ప్రజలు ఎవ్వరూ బిజెపి కాంగ్రెస్ నాయకుల మాయలో పడి మరోమారు మోసపోతే హరిగోసపడతారని ఆలోచించుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక వినిపించేలా బిఆర్ఎస్‌కు ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి కూలీలను కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి నగేష్, నాయకులు డీలర్ మల్లయ్య, ఆదిరెడ్డి, నర్సయ్య, బైరి రవికుమార్, రాకేష్, నగేష్, ఓస రాజరెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, వెంకట్ రెడ్డి, ప్రసాద్, చింతల రమేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బుగ్గారం జెడ్పిటిసి, ఎంపిపి




**ప్రజాపక్షం /ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో బుగ్గారం జెడ్పిటిసి బాదినేని రాజేందర్, బుగ్గారం ఎంపిపి బాదినేని రాజమణి, వైస్ ఎంపిపి సుఖేందర్ పలువురు నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బిజెపి శ్రేణుల ప్రచారం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఇందూర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపుకై మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని 64వ బూత్‌లో ఇంటింటా తిరుగుతూ ప్రధాని నరేంద్ర మోదీ బలహీన వర్గాల కోసం చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మోదీకి ఓటు వేసి ఎంపిగా అరవింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పాల్గొన్న వారిలో జలపతి, మనోజ్, సురేందర్, రాకేష్, నవీన్, రమేష్, సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ ప్రచారం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావ్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కేశపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ ఎంపి అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మద్దతు గా ఉపాధి హామీ కూలీలను ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే వారికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల రమేష్, నల్ల రామరాజు, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, గంగోని దశరథం, బోరిగేం రాజు, రామానుజం, బుర్రి ముత్తన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డికి భారీగా మద్దతు



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు పిలుపు మేరకు మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం సభ్యులు దాదాపు 72మంది కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతు ప్రకటించారు. అలాగే కులానికి చెందిన 300 పై సభ్యులు అందరు జీవన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గూడ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ జె ఎన్ వెంకట్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూయం గంగాధర్, జెసిబి శంకర్, జంగా విజయ్, తిప్పిరి అశోక్ కుమార్, మేడికొండ రమేష్, ధనరాజ్ పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండల కేంద్రంలోని విశ్వబ్రహ్మణ సంఘం 1 కార్యవర్గాన్ని సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేసుకుని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా దొంతి సుభాష్, ఉపాధ్యాక్షుడిగా పొలాస రాజన్న, కోశాధికారిగా శ్రీకాంత్ ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం / కోరుట్ల :** కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ నబి ఇటీవలే సౌదీలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాదాపూర్ కు చెందిన ఆదర్శ యూత్ వారు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉండాలని రూ.85,016 లను దారిశెట్టి రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ప్యాక్స్ చైర్మన్ గడ్డం ఆది రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ బాధినేని కాశిరెడ్డీ, ఆదర్శ యూత్ సభ్యులు ఉన్నారు.

## రూ.2,09,600 నగదు పట్టివేత

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ చౌక్‌లో నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ తిలక్‌రోడ్‌కు చెందిన పెద్ది రాధాకృష్ణ నుంచిరూ.2,09, 600లను స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ సరిలాల్ తెలిపారు.

# ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

## మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని గొల్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందని మిగతా హామీలను ఎన్నికల కోడ్ ముగియగానే వాటిని కూడా నెరవేరుస్తుందని అన్నారు. గత పాలకులు అభివృద్ధి మరచి తమ సొంత ప్రయోజనాల కోసం పని చేశారని ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు అందరూ కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ సెంటర్లో తడిసిన ధాన్యం కుప్పలను, ధాన్యం బస్తాలని పరిశీలించి ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇట్టి విషయంపై లక్ష్మణ్ కుమార్ స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రైతులని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదని తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు చివరి గింజ వరకు ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో నిశాంత్ రెడ్డి, రేవెల్ల సత్యనారాయణ గౌడ్, నేరెళ్ల మహేష్, సంగం తిరుపతి, గడప రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం



**ప్రజాపక్షం / కోరుట్ల :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు బుధవారం కోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. మిగిలిన హామీలు కూడా ఎన్నికల తర్వాత కచ్చితంగా అమలు చేస్తారని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దేశంలో అందరికి సమన్యాయం జరిగిందని తెలిపారు . పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపి రేవంత్ రెడ్డి ,రాహుల్ గాంధీ లకు బహుమతిగా ఇద్దామని ప్రజలను కోరారు . బిజెపి 10 సంవత్సరాల కాలంలో సామాన్యులకు ఇలాంటి సంక్షేమాన్ని అందించలేద ని ఆవేదన వ్యక్తం చేశారు . బడా బాబులకు లక్షలాది కోట్ల రుణమాఫీ మోడీ ప్రభుత్వం చేసిందని అన్నారు . మతాల మధ్య చిచ్చు పెట్టి బిజెపికి ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గద్దినేకించాలని కోరారు . ఈ ప్రచారంలో చిట్యాల సందీప్, గురువంతుల సత్తయ్య, ఉయ్యాల శేఖర్, మైస నవీన్, ఉయ్యాల శోభన్ తదితరులు ఉన్నారు.

# ధరూర్‌లో జీవన్‌రెడ్డి గెలుపు కోసం హోరాహోరీ ప్రచారం



**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలో బుధవారం రోజున నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డికి మద్దత్తుగా ధరూర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ధరూర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. జీవన్ రెడ్డి కి అవకాశం ఇవ్వండి పార్లమెంట్ లో గళం ఎత్తి సమస్యలు పరిష్కరిస్తారాని, కాంగ్రెస్ పార్టీ చక్కర కర్మాగారాలు ప్రభుత్వపరంగా కర్మాగారాలను పునరుద్ధరిస్తుందని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం 400 లకు పెంచుతామని హామీ ఇచ్చారని, వ్యవసాయ కూలీలకు పని కల్పించేందుకు జాతియ ఉపాధి హామీ పథకాన్ని సోనియా గాంధీ రూపొందించారని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గెలిపించాలని అన్నారు. మన జీవన్ అన్నను మనం గెలిపించుకోవాలని పార్లమెంటు ఎన్నికలలో ఊరంతా చేతి గుర్తుకు ఓటేసి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధరూర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం మల్లేశం, గుమ్ముల బుచ్చిరాజం, యువనాయకులు శీలం సురేందర్, మహేష్, శివ, అఖిల్, తిరుపతి, లక్ష్మణ్, గంగరాజం కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.